(సమగ్ర తెలుగు దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDICA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 3 సంచిక : 80 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 11 -08 - 2025 పేజీలు : 6

Digital Edition




# టాప్ స్పీడ్ లో భారత్

## మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగబోతోంది : మోడీ

బెంగళూరులో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ లతో కలిసి ప్రధానిమెట్రో రైడ్

మెట్రోలో ప్రధానికి ఇరువైపులా కూర్చుని ముచ్చటించిన కాంగ్రెస్ నేతలు

టెక్ హబ్ ఎలక్ట్రానిక్స్ సిటీని కలుపుతూ ఎల్లో లైన్ మెట్రో ప్రారంభం

మూడు వందే భారత్ రైళ్లకు పచ్చజెండా





బెంగళూరు **ఆగస్టు 11**

భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా పురోగమిస్తోందని ప్రధాని మోడీ స్పష్టంచేశారు. బెంగళూరులో మెట్రో రైలు ఫేజ్ 3 పనులకు ఆ దివారం శంకుస్థాపన తరువాత జరిగిన సభలో ప్రధాని మాట్లాడారు. అమెరికా అధ్యక్షులు డొ నాల్డ్ ట్రంప్ ఇటీవలి వ్యాఖ్యలకు పరోక్షంగా షా క్ ఇచ్చారు. బెంగళూరుకు వచ్చిన ప్రధాని బెం గళూరును, ఇక్కడి యువత ఐటి ఘనతను కొనియాడారు దేశం మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా దూసుకువెళ్లుతోంది. ఇది అనన్య సాధ్య వేగవం త ప్రయాణం అన్నారు. మిగతాది 2లో...

## ప్రజల మద్దతు కోసం

# 'ఓట్ చోరీ' వెబ్ సైట్

## ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

- ఈసీఐకి వ్యతిరేకంగా 'ఓట్ చోరీ' పేరుతో రాహుల్ గాంధీ ప్రచారం
- డిజిటల్ ఓటర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్
- ప్రజల మద్దతు కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మిస్డ్ కాల్ నంబర్ విడుదల
- సోమవారం ఈసీఐ కార్యాలయానికి ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీ
- రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన ఎన్నికల సంఘం
- ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

**ఆగస్టు 11**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారుమిగతాది 2లో....




## 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్




హైదరాబాద్ **ఆగస్టు 11**

భా రత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఎఐ) వాహనదారులకు ఒక శుభవార్త అందించింది. టోల్ ప్లాజాల వద్ద చెల్లింపులను మ రింత సులభతరం చేసేందుకు 'ఫాస్టాగ్ వార్షిక పాస్'ను ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త పథకం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి రానుంది. తరచుగా జాతీయ రహదారులపై ప్ర యాణించే వారికి పదేపదే రీఛార్జ్ చే సుకునే శ్రమను తగ్గించడమే ఈ ప థకం ముఖ్య ఉద్దేశం. ఈ వార్షిక పా స్ ధరను రూ. 3,000గా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని చెల్లించిన ప్రైవే ట్ వాహన యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు టో ల్ చెల్లించాల్సిన అవసరం ఉండదు. మిగతాది 2లో...

## హంద్రీ-నీవాలో కృష్ణమ్మ పరవళ్లు చూసి

# నా మనసు పులకరిస్తోంది

హంద్రీ-నీవా ప్రాజెక్టులో నీటి ప్రవాహంపై సీఎం చంద్రబాబు హర్షం

రాయలసీమలోని 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమన్న సీఎం

మంగళగిరి**ఆగస్టు 11**

రాయలసీమకు జీవనాడి అయిన హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కృష్ణా జలాల ప్రవాహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియాలో స్పందించారు. ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసి తన మనసు పులకరించిపోయిందని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రాజెక్టు కింద ఉన్న చివరి భూములకు సైతం నీరందించాలనే తమ కల సాకారమవుతోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హంద్రీ-నీవా ప్రాజెక్టు ద్వారా రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం రికార్డు సమయంలో కాల్వల విస్తరణ పనులను చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ పనుల వల్లే ప్రస్తుతం హంద్రీ-నీవా కాల్వల్లో నీటి ప్రవాహం అత్యధిక సామర్థ్యంతో కొనసాగుతోందని పేర్కొన్నారు. ప్రతి ప్రాజెక్టును, ప్రతి చెరువును నింపి, చివరి ఆయకట్టు భూములను కూడా తడపాలన్నదే తమ ఆశయమని



ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతుల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తున్నాయని తెలిపారు. రైతుల ముఖాల్లో కనిపిస్తున్న సంతోషం, తమ ప్రభుత్వ సంకల్పానికి మరింత బలాన్ని చేకూరుస్తోందని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు.

## వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది



: జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన

పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలు

సీఎం చంద్రబాబుపై జగన్ తీవ్ర ఆరోపణలు

అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికలను హైజాక్ చేస్తున్నారని విమర్శ

వైసీపీ నేతలపై టీడీపీ గ్యాంగులు దాడులు, హత్యాయత్నాలకు పాల్పడుతున్నాయని ధ్వజం

బాధితులపైనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన

2లో.



# వానలే,, వానలు

హైదరాబాద్: **ఆగస్టు 11**

రాష్ట్రంలోని పలు జిల్లాలో 17వ తేదీ వరకు భారీ వ ర్షాలు కురుస్తాయని భారత వాతవరణ కేం ద్రం వెల్లడించింది. 13వ తేదీ వరకు పశ్చి మ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, దీంతో భారీ నుం చి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పలు జి ల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిం ది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉదయం, మ ధ్యాహ్నం మిగతాది 2లో...



2లో.

# నీటి ముంపు ప్రాంతాల్లో సీఎం

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన
- అమీర్‌పేట్ గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన
- స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ముఖ్యమంత్రి
- సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు

## జనసేన కార్యాలయంలో తెలంగాణ మంత్రులు

వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు

జనసేన పార్టీ కార్యాలయం హెలిప్యాడ్‌లో దిగిన హెలికాప్టర్

ఉప ముఖ్యమంత్రి భట్టి బృందానికి పవన్ కల్యాణ్ తరఫున స్వాగతం

స్వాగతం పలికిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ హరిప్రసాద్

తిరుగు ప్రయాణంలో మంత్రులకు కొండపల్లి బొమ్మలు బహూకరించిన జనసేన నేతలు

భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు



2లో.

# ప్రజల మద్దతు కోసం 'ఓట్ చోరీ' వెబ్ సైట్

(మొదటి పేజి తరువాయి)

"వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనస్ఫూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా %జశీవ-ఎష్ట్రశీతీఱ.అఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని ఆగస్టు 8న బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈసీఐని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అలా చేయడంలో విఫలమైతే, ఎన్నికల మోసాన్ని ఈసీఐ కప్పిపుచ్చినట్లే అవుతుందని, అది నేరంతో సమానమని ఆయన హెచ్చరించారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం "ఆధారరహితమైనవి"గా కొట్టిపారేసింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఈసీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, రేపు సోమవారం నాడు పార్లమెంట్ కాంప్లెక్స్ నుంచి ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించడానికి రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారు. ఈసీఐ అధికారులతో సమావేశం కోసం కూటమి నేతలు ఇప్పటికే సమయం కోరినట్లు సమాచారం. అదే రోజు రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఐక్యంగా పోరాడేందుకు విపక్షాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి.

# వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది

**: జడ్పీటీసీ ఉప ఎన్నికలపై జగన్ స్పందన**

మంగళగిరి**ఆగస్టు 11**

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్య విరుద్ధంగా, అరాచకంగా వ్యవహరిస్తున్నారని, కుట్రలు, దాడులు, అబద్ధాలతో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఎన్నికలను హైజాక్ చేసేందుకు చంద్రబాబు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ గూండాలు, కొందరు అధికారులు, పోలీసులు కలిసి ఈ కుట్రను అమలు చేస్తున్నారని విమర్శించారు.

చంద్రబాబు కుట్రపూరిత ప్రణాళికలను అమలు చేస్తున్నారని మండపడ్డారు. "ఉపఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచే పోలీసులు దౌర్జన్యాలు మొదలుపెట్టారు. గతంలో ఎలాంటి కేసులు లేని వారిపై కూడా బైండోవర్ కేసులు పెట్టి వైసీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు" అని ఆరోపించారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న తమ పార్టీ నేతలే లక్ష్యంగా టీడీపీ గ్యాంగులు దాడులకు తెగబడుతున్నాయని జగన్ ఆరోపించారు. ఆగస్టు 6న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, నేత వేల్పుల రామలింగారెడ్డిపై హత్యాయత్నం జరిగిందని, వారి కారును ధ్వంసం చేసి నిప్పంటించే ప్రయత్నం కూడా చేశారని తెలిపారు. ఈ దాడుల సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని విమర్శించారు. వైసీపీ తరఫున పనిచేస్తే ఇలాంటి దాడులే ఎదురవుతాయని భయపెట్టడానికే ఈ దారుణాలకు పాల్పడ్డారని అన్నారు. దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా, బాధితులైన వేల్పుల రాముతో పాటు మరో 50 మందిపై ఆగస్టు 6న మధ్యాహ్నం 3:30 గంటలకు తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని జగన్ ఆరోపించారు. "ఆగస్టు 8న మా పార్టీ నేతను బెదిరించి, ప్రలోభపెట్టి ఫిర్యాదు తీసుకుని రాఘవరెడ్డి, గంగాధర్ రెడ్డి, వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వంటి వారికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అదే రోజున పులివెందులలో వైసీపీకి ఓట్లు వేసే సుమారు 4,000 మంది ఓటర్లను ఇబ్బంది పెట్టేందుకు, పోలింగ్ బూత్‌లను గ్రామాలకు 2 నుంచి 4 కిలోమీటర్ల దూరానికి మార్చారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు ఆస్కారం కల్పించారు" అని ఆయన విమర్శించారు. పోలింగ్ రోజున మీడియా కవరేజీని నియంత్రించి, తమ దాడులు, దౌర్జన్యాలు బయటకు రాకుండా చూడాలని టీడీపీ ప్లాన్ చేస్తోందని జగన్ అన్నారు. "నిజం చెప్పాలంటే వీటిని ఎన్నికలు అనడానికే సిగ్గుగా ఉంది. అయినా నాకు దేవుడిపై, ప్రజలపై నమ్మకం ఉంది. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది" అని జగన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# టాప్ స్పీడ్ లో భారత్

(మొదటి పేజి తరువాయి)

దీనిని సాధించేందుకు తాము ఎంచుకున్నది ఆర్‌పిటి సూత్రం అని రి ఫార్మ్, పర్ఫాం, ట్రాన్స్‌ఫాం ఈ సంస్కరణల సా కార పరివర్తన స్ఫూర్తితోనే మనం ఇప్పుడు మూ డో నెంబరుకు చేరుకుంటున్నాయని తెలిపారు. భారత్ ఆర్థికంగా ఏ స్థానంలోకి చేరుకుందనేది తెలుసుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు. గత 11 సంవత్సరాల క్రితం దేశం ఆర్థికంగా 10 వ స్థానంలో ఉంది. ఇప్పుడు ఐదు అగ్రదేశాల సరసన నిలిచింది. ఇటీవలే ఓ దేశాన్ని దాటేసి ఇప్పుడు మూడో అతి పెద్ద ఆర్థిక శక్తిగా మారుతున్నామని, ఇది స్తబ్ధతకు అచేతనకు అతీతంగా ఉత్తేజిత వేగవంత భరిత ప్రయాణం అని ప్రధాని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన మన దేశ స్వదేశీ సత్తాను తెలియచేశారు. ఇటీవలి మన భారత సైనిక చర్య ఆపరేషన్ సిందూర్ మన అంతర్గత భారతీయత స్వయం శక్తిని ప్రపంచానికి చాటిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. భారతీయ సాంకేతికత, భారత్ తయారీ ప్రక్రియలు ఈ ఆపరేషన్ విజయవంతానికి దారితీశాయి. శత్రుదేశం పాకిస్థాన్ గంటల వ్యవధిలోనే మనతో కాళ్లబేరానికి వచ్చేలా చేశామని తెలిపారు. బెంగళూరులో మెట్రో రైలు ఫేజ్ 3 పనులకు ప్రధాని మోడీ ఆదివారం శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు అయిన సభలో ప్రధాని మాట్లాడారు. సిందూర్ దశలో మన సైనిక శక్తి భారతీయ స్వశక్తిని చాటుకుంది.

అప్పుడు ప్రపంచానికి భారతదేశపు సరికొత్త రూపం తెలిసివచ్చింది. పౌర ప్రాంతాలకు నష్టం వాటిల్లకుండా పాక్‌లోని మారుమూల ప్రాంతాలకు చొచ్చుకుని వెళ్లి నిమిషాల వ్యవధిలోనే అక్కడి ఉగ్ర స్థావరాలను దెబ్బతీసి రాగల్గడం వెనుక మన దేశ టెక్ , ఉత్పత్తి సామర్థ్యం దాగి ఉందని కితాబు ఇచ్చారు. ఉగ్ర శత్రువును పసిగట్టడం, నిర్థిష్టరీతిలో దాడికి దిగడం , క్షణాల వ్యవధిలో టార్గెట్లను ఎంచుకుని దాడులు విజయవంతం చేసుకుని తిరిగి రావడం మన భారతీయ సాంకేతికత విజయం. మన మేకిన్ ఇండియా ప్రత్యేకత అంతా గుర్తించే విధంగా ఆపరేషన్ సిందూర్ సాగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బెంగళూరులో యువత ఐటి ప్రతిభ కీలకం అయింది. బెంగళూరు, ఇక్కడి యువ సాంకేతికత ఆపరేషన్ సిందూర్ సక్సెస్ వెనుక తమ కీలక పాత్రతో ఉందన్నారు. ప్రపంచంలోనే బెంగళూరు అత్యంత పెద్ద నగరాల వరుసలో ఉంది. భారతదేశం కేవలం ప్రపంచస్థాయిలో ఇతరుల పోటీని ఎదుర్కోవడమే కాదు, నాయకత్వం వహించే స్థితికి చేరుకోవల్సి ఉందని ప్రధాని చెప్పారు. మన నగరాలు, స్మార్ట్, ఫాస్ట్, సమర్థవంతం అయితేనే మన దేశం మరింతగా ముందుకు వెళ్లుతుందని ఆయన మెట్రో రైలు మూడో దశ నిర్మాణ ఆరంభ నేపథ్యంలో తెలిపారు. బెంగళూరులో ట్రాఫిక్ రద్దీ నివారణకు తలపెట్టిన మెట్రో ఎల్లో లైన్ మార్గాన్ని ప్రధాని మోడీ ఆదివారం పచ్చజెండాలో ఆరంభించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రజల సమస్య పరిష్కారానికి ఈ మార్గం ఉపయోగపడుతుంది. ఈ మార్గం కోసం బెంగళూరు జనం చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఇక్కడి ఆర్‌వి రోడ్ నుంచి ఎలక్ట్రానిక్ సిటి మెట్రో స్టేషన్ వరకూ రైలులో ప్రయాణించారు. తన వద్దకు వచ్చిన ప్రయాణికులతో మాట్లాడారు. విద్యార్థులు, ఐటి ఉద్యోగుల సాధకబాధకాలు తెలుసుకున్నారు. దాదాపు రూ 8వేల కోట్లతో నిర్మించిన ఈ ఎల్లోలైన్‌లో భాగంగా 16 స్టేషన్లు ఉన్నాయి. ఈ మార్గంతో ఇక బెంగళూరులో మెట్రో రైలు మార్గం 96 కిలోమీటర్లపైగా విస్తరించుకుంది. బెంగళూరు పర్యటనలో భాగంగా ఇక్కడ మూడు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రారంభించారు. బెంగళూరు బెల్గావ్ వందే భారత్, శ్రీ మాత వైష్ణవీ దేవి కత్రా అమృత్‌సర్ వందేభారత్, అజ్ని (నాగ్‌పూర్) పుణే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇప్పుడు పట్టాలపైకి చేరాయి. ప్రధాని పచ్చజెండాతో రాకపోకలు ఆరంభం అయ్యాయి. కార్యక్రమంలో కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో తెలంగాణ మంత్రులు

**వివాహ కార్యక్రమం కోసం మంగళగిరి వచ్చిన తెలంగాణ మంత్రులు**

**భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొంగులేటి తదితరుల హాజరు**

మంగళగిరి**ఆగస్టు 11**



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య స్నేహపూర్వక వాతావరణానికి అద్దం పట్టే ఆసక్తికర పరిణామం ఆదివారం మంగళగిరిలో చోటుచేసుకుంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఓ వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో మంగళగిరి వచ్చారు. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నేరుగా జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఉన్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తరఫున శాసనమండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, ఇతర జనసేన నాయకులు తెలంగాణ మంత్రులకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం వారంతా మంగళగిరిలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తెలంగాణ మంత్రులు తిరుగు ప్రయాణమయ్యేందుకు తిరిగి జనసేన కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా వారితో కలిశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా పంపిన, తెలుగు సంస్కృతికి ప్రతీకలైన కొండపల్లి బొమ్మల జ్ఞాపికలను తెలంగాణ మంత్రులకు బహూకరించి జనసేన నాయకులు వీడ్కోలు పలికారు.

## వానలే.. వానలు

(మొదటి పేజి తరువాయి)

ఎండతో కూడిన వాతావరణం ఉండగా, సాయంత్రం, రాత్రి సమయాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. శనివారం రాత్రి అత్యధికంగా హైదరాబాద్‌లో అంబర్‌పేటలో 11 సెంటిమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 10 సెంటిమీటర్ల వర్షపాతంకురిసిందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. కాగా, సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలో అక్కడక్క భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు 14, 15 తేదీలలో పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలతో పాటు 15 జిల్లాలకు ఆరెంజ్, 16, 17వ తేదీల్లో అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా ఆదివారం రాత్రి 8.30 గంటల వరకు హైదరాబాద్‌లోని అంబర్ పేటలో 105.2 మిల్లీమీటర్లు, హిమాయత్‌నగర్‌లో 98 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లో అత్యవసరమైతేనే బయటకు రావాలని జిహెచ్‌ఎంసి అధికారులు పేర్కొన్నారు.

## 15 నుంచి ఫాస్టాగ్ వార్షిక పాస్

(మొదటి పేజి తరువాయి)

కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణి జ్యే తర వాహనాలకు మాత్రమే ఈ సౌకర్యం వర్తిస్తుంది. ఈ పాస్‌ను కొ నుగోలు చేయాలంటే వాహనానికి ఇ ప్పటికే ఫాస్టాగ్ యాక్టివ్‌గా ఉండాలి. 'రాజ్‌మార్గ్ యాత్ర' యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, ఈ పాస్ కేవలం ఎన్‌హెచ్ ఏఐ, కేంద్ర రవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలపై మాత్రమే చెల్లుబాటు అవుతుందని అధికారులు స్పష్ట పర్చారు. ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వే, సమృద్ధి మహామార్గ్, అటల్ సేతు వంటి రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని రహదారులపై ఈ పాస్ పనిచేయదు. అటువంటి మార్గాలలో ప్రయాణించేటప్పుడు ఫాస్టాగ్ వ్యాలెట్ నుంచి యథావిధిగా టోల్ రుసుము కట్ అవుతుంది. ఒక వాహనంపై తీసుకున్న పాస్‌ను మరో వాహనానికి బదిలీ చేయడానికి వీలుండదు. అలాగే, 200 ట్రిప్పులు లేదా ఏడాది గడువు ముగిసిన తర్వాత పాస్ గడువు ముగు స్తుంది. వినియోగదారులు కావాలనుకుంటే మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పాస్‌కు ఆటో -రెన్యూవల్ సౌకర్యం ఉండదు.

## జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు అమోఘం

**: జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**




సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో నెలకొల్పిన ఆసుపత్రి సేవలు అమోఘమని, అపూర్వమని ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రశంసించారు. ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ ఆసుపత్రి ఏర్పాటు చేయబడింది. ఎమ్మెల్యే మాణిక్ రావు ఆసుపత్రిని సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను, వైద్యుల సేవలను అభినందించారు

## మాజీ ఎంపీపీ ని పరమర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 11**శీనారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పదరిధిలోని తుర్కా వాడగాం గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ నాగన్న అనారోగ్యం తో ఆసుపత్రి లో చికిత్సపొంది వారి స్వాగృహానికి విచ్చేసిన సందర్భంగా వారి నివాసనికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని దైర్యం చేప్పిన నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,వారితో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, శంకర్ ముదిరాజ్, మాణిక్ రెడ్డి, హన్మ%శీ%తు, పారశురాం మాజీ సర్పంచ్,రవీందర్ తదితరులు ఉన్నారు.

## రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా దాసరి ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక



**అనంతపురం కార్పోరేషన్, ఆగస్టు 10**

పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సమావేశం నిర్వహించారు. ఆర్ ఇ ఎఫ్ ఏ పి 43/2020 రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ అధ్యక్షుడిగా దాసరి ఆదినారాయణని రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా దాసరి ఆదినారాయణ మాట్లాడుతూ .. పూలే, అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తూ రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యలు పట్ల అంకితభావంతో, నిజాయితీగా, ధైర్యంగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశాడు. దాసరి నారాయణ నగరపాలక సంస్థలోని వెల్ఫేర్ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర , రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఎండి నాగభూషణం , రిజర్వేషన్ సాధికార పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ ,అనంతపురం జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు ,జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# నీటి ముంపు ప్రాంతాల్లో సీఎం

- హైదరాబాద్‌లో భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం
- ముంపు ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటన

హైదరాబాద్: **ఆగస్టు 11**



భాగ్యనగరంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించడంతో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగి, హైదరాబాద్‌లోని నీటి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి అమీర్‌పేట్‌లోని గంగుబాయి బస్తీ, బుద్ధ నగర్‌తో పాటు పలు లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. భారీ వర్షాల వల్ల రోడ్లపైకి చేరిన మురుగునీటిని, డ్రైనేజీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వరద నీటితో తాము పడుతున్న కష్టాలను స్థానికులు ముఖ్యమంత్రికి వివరించారు. వారి సమస్యలను సావధానంగా విన్న రేవంత్ రెడ్డి, వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. పర్యటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ కమిషనర్‌ను, సిబ్బందిని ఆదేశించారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే తొలగించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అదే సమయంలో, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు, తెరిచి ఉన్న మ్యాన్‌హోల్స్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

## కొత్తగా పాస్‌బుక్ పొందిన రైతులు రైతు భీమా కోరకు దరకాస్తు చేసుకోవాలి.

ముదిగొండ ఆగస్టు 10 ప్రజావేదిక బ్యూరో:



కొత్తగా పాస్‌బుక్ పొందిన రైతులు రైతు భీమా కోరకు దరకాస్తు చేసుకోవాలి.ముదిగొండ మండల వ్యవసాయ అధికారిణి ఎస్.సరిత జూన్ 5, 2025 తేదీ లోగా కొత్తగ పొలం పాస్ బుక్ పొందిన రైతులు రైతు భీమా కి దారకాస్తు చేసుకోవాలి. 14.08.1966 నుండి 14.08.2007 మద్య జన్మించిన రైతులు (18-59 సంవత్సరాల వయస్సు గల రైతులు) మరియూ గతములో దారకస్తు చేసుకొని రైతులు ఎవరైన ఉంటే వెంటనే సంబందిత ఏఈవోలను సంప్రదించగలరు. దారకస్తు సమర్పించడానికి ఆకారి తేదీ ఆగస్టు 13,2025 .దారకస్తు ఫారం తో సాహా పొలం పాస్‌బుక్ జిరాక్స్,రైతు ఆధార్ కార్డ్ జిరాక్స్,నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ జాతపరిచి రైతు స్వయంగా సమర్పించాలి.గతం లో దారకాస్తు చేసుకున్న రైతులు వారి వివరాలు సరిచేసుకొని,ఏమైన మార్పులు చేర్పులు లేక నామినీ మార్పు మొదలయినవి ఉంటే ఆగస్టు 02,2025 లోగా ఏఈవోను సంప్రదించగలరు.

## ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ ను అభినందించిన సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్.



ఖమ్మం ఆగస్టు 10 ప్రజా వేదిక బ్యూరో

ఆర్టిఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్ గారిని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ జాతీయ అధ్యక్షులు సామాజిక ఉద్యమ నేత లింగాల రవికుమార్ అభినందించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ పీవీ శ్రీనివాస్ విద్యార్థి యువజన ఉద్యమ నాయకుడిగా అనేక ఉద్యమాలు నిర్వహించి జర్నలిస్టుగా ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అనేక దశాబ్దాలుగా ఎంతో కృషి చేశారని సమాచార హక్కు చట్టం కమిషనర్ గా ప్రజలకు ప్రభుత్వం ద్వారా పారదర్శకమైన పాలన అందించే సమాచారాన్ని ప్రజలకు అందించడంలో ప్రభుత్వ అధికారులు జవాబుదారీ తనాన్ని పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పీవీ శ్రీనివాస్ ప్రధాన భూమిక పోషిస్తారని లింగాల రవికుమార్ అభిప్రాయపడ్డారు సీనియర్ జర్నలిస్ట్ పీవీ శ్రీనివాసు ను ఆర్టిఐ కమిషనర్ గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి లింగాల రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఖానాపురం లో బోనాల సందడి..



### దప్పు చప్పుళ్లతో తరలివచ్చిన మహిళలు
### పూనకాలతో ఊగిపోయిన భక్తులు

అనంతగిరి ఆగస్టు 10 ప్రజావేదిక ప్రతినిధి బోనాల పండుగ గ్రామాలకు నిండుదనాన్ని తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా శ్రావణమాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. తెలంగాణ సంస్కృతిని, ప్రజల సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను ఆదివారం అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉదయాన్నే స్నానమాచరించి.. అమ్మవారికి బోనం కుండలో నైవేద్యం వండారు. శుభ, సౌభాగ్యానికి ప్రతీకగా భావించే బోనాన్ని పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించుకుని.. ఆడపడుచులు, మహిళలు నెత్తిన బోనమెత్తుకుని దప్పు చప్పుళ్లు, డీజే పాటల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో పుర వీధుల గుండా మహిళలు సామూహికంగా శోభాయమానంగా పోచమ్మ తల్లి ఆలయాల వద్దకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# రోగులకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లు





### 2 వైద్య శిబిరానికి హాజరైన రోగులు
### నెల నెలా ఉచిత వైద్య శిబిరం విజయవంతం
### 102 మంది రోగులకు వైద్య సేవలు.

నేలకొండపల్లి ఆగస్టు 10 ప్రజావేదిక బ్యూరో

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 32వ నెల నెలా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 102మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ యలమద్ది వినూష ఎంబీబీఎస్ ఎండి, డీఎం (న్యూరో ఫిజీషియన్ ), డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్ బీ (చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు), డాక్టర్ అడపా జయశ్రీ ఎంబీబీఎస్ ఎంఎస్ ఆప్తమాలజీ (నేత్ర వైద్య నిపుణులు ), వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి మాటూరి శేషగిరిరావు కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే వీ రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, మంకెనపల్లి నరసింహారావు, వల్లంచెట్ల భాస్కరరావు, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, షేక్ అబ్దుల్ నబీ, అబ్దుల్ రహీం, సామాల మల్లికార్జున్, డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలం లో మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన





నేలకొండపల్లి ఆగస్టు 10 ప్రజావేదిక బ్యూరో:

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి, మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం పర్యటించారు. ముజ్జుగూడెం, సదాశివపురం అప్పలనరసింహపురం కట్టుకాసారం నేలకొండపల్లి తదితర గ్రామాలలో పర్యటించారు. ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. పలు వివాహా వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశ్వీరదించారు. అనంతరం కార్యకర్తలతో ప్రత్యేకంగా మాట్లాడారు... ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. సోసైటీ చైర్మన్ లు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్,శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు,షేక్ హుస్సేన్, కమదన ప్రవీణ్, యలమంద, మాదాసు ఆదాం. తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పద్మావతి ప్రత్యేక పూజలు

అనంతగిరి ఆగస్టు 10 ప్రజా వేదిక ప్రతినిధి:



మండలంలోని చనుపల్లి గ్రామంలో ముత్యాలమ్మ తల్లి పండగలో కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి పాల్గొని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రమంతా అభివృద్ధి సంక్షేమంతో సుభిక్షంగా దైవబలంతో వర్ధిల్లుతుందని అన్నారు. మండలంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని ఈ అద్భుత పథకాల అమలతో ప్రతి ఇల్లు సంతోషంగా ఉందని అందుకే ఇలాంటి పండగలను ప్రతి కుటుంబం ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదుల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడని అందుకే ఇప్పటికే అనంతగిరి మండలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో మరింతగా అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అవసరమన్నారుప్రజలు ముత్యాలమ్మ తల్లి దీవెనలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి గారు, సూర్యాపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు గారు, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస రెడ్డి గారు, గ్రామ శాఖ ముస్కు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య, పాలారం గ్రామ శాఖ మట్టపల్లి రామకోటయ్య గౌడ్, మొక్క కాశి, పరశురాం, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# డప్పు చప్పులతో ఎడ్లబండ్లపై ట్రాక్టర్ల పై తరలి వచ్చిన మహిళలు



**ఘనంగా ముత్యాలమ్మ పండగ వేడుక అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు**

తిరుమలాయపాలెం
ఆగస్టు 10 ( ప్రజా వేదిక ప్రతినిధి )
డప్పు చప్పులతో మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు ఆదివారం తిరుమలాయపాలెం మండలంలోని తిరుమలాయపాలెం పిండిప్రోలు, రాజారం, జూపెడ , గ్రామాల్లో ఎడ్లబండ్లు ట్రాక్టర్లతో తరలివచ్చి తమను చల్లగా చూడాలని, ఎలాంటి మహమ్మారి తమకు తగలకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. పిండిప్రోలు తిరుమలాయపాలెం రాజారం జూపెడ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గర తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి తమ ఇండ్లలో నుంచి బోనాలను ఎత్తుకుని సంతోషంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా చిన్నారులు సైతం బోనాలు ఎత్తుకుని ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ ఇందుర్తి మల్లారెడ్డి బుల్లి కొండ రమేష్ పిండిప్రోలు పంచాయతీ కార్యదర్శి టి రాము గ్రామ పెద్దలు చల్లా వెంకటేశ్వర్లు కమ్మ కోమటి నాగేశ్వరరావు చామకూరి శ్రీనివాస్ చామకూరి రాజు పదముత్తు సంజీవరావు గోపోజి పిచ్చయ్య మెట్టు శ్రీను పప్పుల ప్రసాద్ ఎలక్ట్రిషన్ కందుల నరేష్ ఆలస్యం నాగేశ్వరరావు కూసు అప్పారావు ఉన్నం రాజశేఖర్ సోమనపల్లి వెంకటేశ్వర్లు కొప్పుల దిలీప్ పల్లి సురేష్ పల్లి సుజన్ ఆలేటి మధు ఉండేటి గురుస్వామి గోపాల్ దా మల్ల నవీన్ గ్రామంలోని పెద్దలు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి మండల వ్యాప్తంగా

# ఘనంగా బోనాల పండగ.




**డప్పు చప్పుళ్లతో బోనమెత్తిన మహిళలు**

నేలకొండపల్లి ఆగస్టు 10 ప్రజావేదిక బ్యూరో
బోనాల పండుగ గ్రామాలకు నిండుదనాన్ని తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా శ్రావణమాసంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. తెలంగాణ సంస్కృతిని, ప్రజల సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాల పండుగను ఆదివారం నేలకొండపల్లి మండలం లోని చెన్నారం మరియు వివిధ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఉదయాన్నే స్నానమాచరించి.. అమ్మవారికి బోనం కుండలో నైవేద్యం వండారు. శుభ, సౌభాగ్యానికి ప్రతీకగా భావించే బోనాన్ని పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించుకుని.. ఆడపడుచులు,పిల్లలు మహిళలు నెత్తిన బోనమెత్తుకుని డప్పు చప్పుళ్లు, డీజే పాటల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో పుర వీధుల గుండా మహిళలు సామూహికంగా శోభాయమానంగా ముత్యాలమ్మ తల్లి ఆలయాల వద్దకు తరలి వెళ్లారు. అక్కడ అమ్మవారికి నైవేద్యం పాల పొంగళ్ళతో వేటపోతులు కోళ్లను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన నియోజకవర్గ అధ్యక్షులు రాజేష్ నాయక్**

పాలకుర్తి:
యూత్ కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం పాలకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు యూత్ కాంగ్రెస్ జెండాను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్ ఆవిష్కరించారు. కేంద్రంలోని బిజెపి నిరంకుశ పాలనను వ్యతిరేకించేందుకు యువత నడుం బిగించాలని, భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలని పిలుపునిచ్చారు. యువత కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిదని అన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసేందుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాదాసు హరీష్ గౌడ్, దేవరుప్పుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల



వెంకన్న, పెద్దవంగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కమ్మగాని శ్రావణ్, శ్రీధర్,అశోక్, పులి వేణు, మధు, భాస్కర్, రవి, హరి చందర్, మహేందర్, వెంకన్న, లోడంగి అశోక్, వినోద్, సురేష్, రాజేష్, బాలెంల ఉమేష్, సంతోష్, సాయి, శిరీష్, కృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజులు వర్షాలే

**-అన్ని జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ**
**- 13న బంగాళాఖాతంలో అల్పపీడనం**
**- ఆదివారం 400కిపైగా ప్రాంతాల్లో కురిసిన వర్షం**

-హైదరాబాద్:
రాష్ట్రంలో సోమవారం నుంచి ఆదివారం వరకు పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే సూచనలు బలంగా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. భారీ, అతి భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ నెల 13న వాయువ్య, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని పేర్కొన్నారు. ఆదివారం రాత్రి ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 400కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైనట్టు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ పేర్కొంది. నిర్మల్ జిల్లా, మండలంలోని అక్కాపూర్‌లో అత్యధికంగా 11.08 సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది.
సోమవారం భారీ వర్షం సూచన ఉన్న జిల్లాలు (ఎల్లో హెచ్చరిక) : ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి. (మిగతా జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశముంది)
మంగళవారం భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు(ఎల్లో హెచ్చరిక) : ఆదిలాబాద్, కొమ్రంభీమ్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం (మిగతా జిల్లాల్లోనూ అన్ని ప్రాంతాల్లో వర్షం కురియొచ్చు)బుధవారం అతి భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు (ఆరెంజ్ హెచ్చరిక) : ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగుభారీ వర్ష సూచన : హైదరాబాద, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, జనగాం, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, నల్లగొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, రాజన్నసిరిసిల్ల, నిజామాబాద్.గురువారం అతి భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు( ఆరెంజ్ హెచ్చరిక) : హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, నల్లగొండ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్.భారీ వర్ష సూచన(ఎల్లో హెచ్చరిక) : రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల.